# నాడు అలా.. నేడు ఇలా..



ఉమ్మడి రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న చెడ్వాయి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం




స్వరాష్ట్రంలో సుందరంగా కనిపిస్తున్న చెడ్వాయి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం భవనం

నాడు.. నేడు
Naadu-Nedu

## అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ

స్వరాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ పట్టింది. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అంగన్‌వాడీ కేంద్రాలను సుందరంగా తీర్చిదిద్దింది. మండలంలోని 5 సొంత భవనాలున్నా కేంద్రాలను మోడల్ కేంద్రాలుగా మార్చింది. విద్యార్థులు ఫ్రీ ప్రైమరీ విద్యను సులువుగా నేర్చుకునేందుకు ఆట వస్తువులు, గోడలపై బొమ్మలు, జారుడు బల్లలు, మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలుగా సుందరీకరణ చేశారు. దీంతో విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతున్నది. దీంతో పాటు ప్రభుత్వం ఉచితంగా బాలామృతం, మురుకులు, పిండి , కోడిగుడ్లు, పాలను అందిస్తూ ప్రోత్సహిస్తున్నది.

-పెంచికల్‌పేట్, అక్టోబర్ 28

## పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు షురూ..

సిర్పూర్(టీ), అక్టోబర్ 28 : మండలకేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాలయంలో శనివారం ఆధార్ సేవలను ప్రారంభించినట్లు సిర్పూర్(టీ) సబ్ పోస్ట్ మాస్టర్ ఇందారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## ఎమ్మెల్యే పరామర్శ

బెజ్జూర్, అక్టోబర్ 28 : మండలకేంద్రానికి చెందిన ఫాజిక్ హుస్సేన్ (55) బీఆర్ఎస్ కార్యకర్త శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హుస్సేన్ మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని, పార్టీ భరోసాగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట మండల కో ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, మాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, జవీద్ అలీ ఖాన్, తంగడిపెల్లి మహేశ్ తదితరులు ఉన్నారు.

## దిందా-కేతిని వాగు పరిశీలన



దిందా-కేతిని వాగును పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ చీఫ్ సంజీవ్‌రావు, జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు

చింతలమానేపల్లి, అక్టోబర్ 28 : మండలంలోని దిందా-కేతిని వాగుపై వంతెన నిర్మాణానికి ఇంజినీరింగ్ చీఫ్ సంజీవ్‌రావు (హైదరాబాద్) జిల్లా పంచాయతీ రాజ్ అధికారులతో కలిసి వాగును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దిందా వాగును కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్లతో కలిసి కొలతలు చేపట్టారు. త్వరలోనే బ్రిడ్జి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లా పంచాయతీ రాజ్ ఈఈ రాంమోహన్, జేఈ కృష్ణరావు, అధికారులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



దహెగాం : మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కోనేరు వంశీ



చింతలమానేపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దహెగాం,అక్టోబర్ 28 : మండలకేంద్రంలో ఎమ్మెల్యే కోనప్ప తనయుడు వంశీ శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మార్కెట్ ఏరియా, ఎస్సీకాలనీ, నికాడి వాడ, కొత్తపల్లి, తదితర వాడల్లోని ప్రజలకు సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో, ఎమ్మెల్యే చేసిని అభివృద్ధిని వివరిస్తూ ఎన్నికల్లో మరోసారి కోనప్పను ఆదరించాలని కోరారు. రైతుబంధు సమితి మండల కన్వీనర్ కంభగౌని సంతోష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేశ్, సర్పంచ్‌లు పుప్పాల లక్ష్మి, బండ కృష్ణ, ఆయిల్ల శంకర్, మాజీ ఎంపీపీ వాణీప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చింతలమానేపల్లి మండలంలో..

చింతలమానేపల్లి, అక్టోబర్ 28 : మండలకేంద్రంతో పాటు బాబాపూర్, బాబాసాగర్, కర్జవెల్లి, ఆడెపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి, పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా కుమ్రం భీం వర్ధంతి



కుమ్రం భీం విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న పీఆర్టీయూ నాయకులు

కాగజ్‌నగర్, అక్టోబర్ 28 : కాగజ్‌నగర్ మండలంలోని డాడానగర్ చౌరస్తా వద్ద పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో కుమ్రం భీం వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిలా అధ్యక్షుడు ఎటూకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేశ్ ఆధ్వర్యంలో, పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో టీపీజీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలోనూ నివాళులర్పించారు. పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనగంటి భిక్షపతి, పత్తిపాక శ్రావణ్‌కుమార్, మడావి హనుమంతు, కుమ్రం శ్రీనివాస్, రవిశంకర్, రాంచందర్, సాంబశివురావు, బాలు నాయక్, పద్మశాలీ సేవా సంఘం ప్రతినిధులు కొంగ సంపత్ కుమార్, బూర సమ్మయ్య, రవి, సదానందం, రాజయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సాయికృష్ణ పాల్గొన్నారు.

## ఆర్ఎంపీకి రిమాండ్

చింతలమానేపల్లి, అక్టోబర్ 28 : బాలింత మృతికి కారణమైన ఆర్ఎంపీ గుర్లె గణేశ్‌ను రిమాండ్ చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. కోర్సిని గ్రామానికి చెందిన దన్నూరి పుష్పలత (24) 2 రోజులుగా జ్వరంతో బాధపడుతున్నది. దీంతో గురువారం సాయంత్రం బూరెపల్లికి చెందిన ఆర్ఎంపీ గణేశ్ వచ్చి రక్త నమూనా తీసుకొని పరీక్షలు చేసి వైద్యం అందించారు. గురువారం రాత్రి సెలైన్ పెట్టి ఇంజక్షన్ వేయగా కొద్దిసేపటికే పుష్పలత అస్వస్థతకు గురైంది. కుటుంబ సభ్యులు ఆర్ఎంపీకి ఫోన్ చేయగా స్పందించకపోవడంతో హుటాహుటినా కౌటాల దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో కాగజ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందిందని వైద్యులు నిర్ధారించారు. ఆర్ఎంపీ ఎక్కువ మోతాదులో ఇంజక్షన్, మందులు ఇవ్వడంతోనే బాలింత మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆర్ఎంపీపై చర్యలు తీసుకోవాలని భర్త ప్రసాద్ ఫిర్యాదు చేయగా 304 సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ చేశామని పేర్కొన్నారు.